రూరల్ సబ్‌రిజిస్ట్రార్ నరేందర్ బదిలీ

ఖమ్మం రూరల్, జూలై 1: రూరల్ సబ్‌రిజిస్ట్రార్ నరేందర్‌ను వరంగల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో వర్ధన్నపేట సబ్‌రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న అరుణ రూరల్ సబ్‌రిజిస్ట్రార్‌గా బదిలీపై వచ్చారు.

పోస్టాఫీసు సేవలు వినియోగించుకోవాలి

బోనకల్లు, ఆగస్టు 1: పోస్టాఫీస్ ద్వారా లభించే పథకాలను ఉపయోగించుకొని ప్రజలు లబ్ధి పొందాలని మధిర సబ్ డివిజన్ పోస్టల్ అధికారి ఆర్.కోటేశ్వర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కలకోట బ్రాంచ్ పోస్టాఫీసునందు డీసీడీపీ ప్రోగ్రాం నిర్వహించారు. పోస్టల్ అధికారి యారా కోటేశ్వర్ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఉదయనవీన్, కోటేశ్వరరావు, మహేష్, మౌళాలి, సాయి, మురళీ, లక్ష్మణ్, పూజిత పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు నిర్ణయం పట్ల మాజీ ఎమ్మెల్యే సంద్ర హర్షం

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 1 : ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణ చారిత్రాత్మక సుప్రీం కోర్టు తీర్పుపై మాజీఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మందకృష్ణ మాదిగ చేసిన 30 ఏళ్ల పోరాటానికి న్యాయం దక్కిందన్నారు. వర్గీకరణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసి సహకరించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంసూరు, ఆగస్టు 1 : మండలంలోని బీరవల్లి సబ్‌స్టేషన్ నుంచి బీరాపల్లి టౌన్ ఫీడర్ పరిధిలోని బీరాపల్లి, మొద్దులగూడెం, గూడూరు గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని రాయుడుపాలెం విద్యుత్‌శాఖ ఏఈ జొన్నల గడ్డ అనిల్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణపై హర్షం

వేంసూరు, ఆగస్టు 1 : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును ఇవ్వడం పట్ల ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ ఎస్సీసెల్ మాజీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, ఎంఆర్‌పీఎస్ నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ఎస్సీ వర్గీకరణకు ఎంతో కృషి చేశారన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఏసు, రవి, కిన్నెర రవి, వెంకటనారాయణ, వెంకటరత్నం, ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం రూరల్, ఆగస్టు 1: మండల పరిధిలోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ క్రాంతి సిన్హా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదులాపురం, గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ల పంచాయతీ పరిధిలోని కాలనీలకు ఉదయం 9 గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముర్రుపాలే బిడ్డకు శ్రేష్ఠం

ర్యాలీని ప్రారంభిస్తున్న జీజీహెచ్ సూపరిన్‌టెండెంట్ కిరణ్‌కుమార్

గాంధీనగర్ సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో..

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 1 : ముర్రుపాలే బిడ్డకు శ్రేష్ఠమని అధికారులు పేర్కొన్నారు. శిశువు జన్మించిన వెంటనే తల్లిపాలు పట్టించాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు కార్యక్రమాలను ఆయా మండలాల్లో అధికారులు గురువారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ వాల్‌పోస్టర్ ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించిన అనంతరం జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ ఉత్సవాలను మొదలుపెట్టారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్యశాల అధికారులు కిరణ్‌కుమార్, బాబూ రత్నాకర్, రాంబాబు, వినాయక్ రాథోడ్, పవన్‌కుమార్, యామిని తదితరులు అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఖమ్మం 30 డివిజన్ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన వేడుకలకు పర్యవేక్షకురాలు సత్యావతి హాజరయ్యారు. టీచర్లు సునీత, పద్మ, స్వర్ణకుమారి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు. గాంధీనగర్ సెక్టార్ గుట్టలబజార్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ అంజూర ఆధ్వర్యంలో వారోత్సవాలు జరిగాయి. సూపర్‌వైజర్ సత్యావతి హాజరయ్యారు.

బిడ్డలకు తల్లిపాలు అమృతం

సత్తుపల్లి, ఆగస్టు 1 : పుట్టిన బిడ్డ నుంచి రెండేళ్ల వరకు తల్లిపాలే అమృతమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత అన్నారు. కల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చంద్రుపట్ల సెక్టార్‌లోని జీడీబీపల్లిలో వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, కృష్ణవేణి, తల్లులు, చిన్నారులు ఉన్నారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, ఆగస్టు 1 : మండలంలోని బయ్యన్నగూడెం పంచాయతీ పరిధిలోని బయ్యన్నగూడెం 1, 2 నాయకులగూడెం అంగన్‌వాడీ సెంటర్లలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పిన్నమనేని జయలక్ష్మి, శ్రావణి, పద్మ, ఏఎన్ఎం నాగమణి, ఆశాలు పద్మ, రేణుకా, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఖమ్మం 30వ డివిజన్ అంగన్‌వాడీ కేంద్రంలో..

వేంసూరులో...

వేంసూరు, ఆగస్టు 1 : మండలంలోని పల్లెవాడ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణులు, బాలింతలకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, హెచ్‌వీ పద్మ, ఏఎన్ఎం రమాదేవి, పల్లె దవాఖానా డాక్టర్ బాబు, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, రుక్మిణి, పార్వతి, రత్నకుమారి, కళావతి పాల్గొన్నారు.

కూసుమంచిలో..

కూసుమంచి, ఆగస్టు 1: తల్లి పాలు అమృతం అని, బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల మంచి పోషకాలు అంది ఆరోగ్యవంతంగా ఉంటుందని మండల వైద్యాధికారి డాక్టర్ కిశోర్ అన్నారు. కూసుమంచిలోని ఎస్సీ కాలనీలో గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే లాభాలను వివరించారు. పీహెచ్ఎన్ వాణి, ఏఎన్ఎం వసంత, అంగన్‌వాడీ టీచర్లు, పుష్పలత, లక్ష్మీకాంత, వరలక్ష్మి, బుర్రా పద్మ, ఆశా వర్కర్లు రజిని, విజయకుమారి, రమ, మరియమ్మ పాల్గొన్నారు.

నాచేపల్లిలో కేంద్ర ఎకానమీ సర్వే బృందం

కూసుమంచి, ఆగస్టు 1: నేలకొండపల్లి మండలం నాచేపల్లిలో కేంద్ర ఎకానమీ సర్వే బృందం పల్లెబాట పట్టింది. వారం రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న పథకాలు, వాటి ఫలితాలపై బృందం అధ్యయనం చేయడానికి ఐఏఎస్ అధికారులు మోహన్ భారత్, అభిషేక్ దేశ్వాల్, ఆర్యామల యుగాన్‌కర్, రణ్‌దీప్ పాఠశాలలు, అంగన్‌వాడీల్లో సర్వే చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, బోధన ఉపకరణలు, రికార్డుల నిర్వహణ, ఉపాధ్యాయుల పని తీరును పరిశీలించారు. అధికారులు విద్యార్థులతో కలిసి పోవడంతో విద్యార్థులు ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో బాలత్రిపుర సుందరి, ఎంపీడీవో యర్రయ్య, సూపర్‌వైజర్ నాగమణి, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి బాబురావు, ఇబ్రహిం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ట్రైనీ ఐఏఎస్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్‌పై ఆగ్రహం

కొణిజర్ల, ఆగస్టు 1 : సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు సీఎం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం కొణిజర్లలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడం పట్ల భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో కిలారు మాధవరావు, పోగుల శ్రీనివాసరావు, పాసంగుల పాటి శ్రీనివాసరావు, జవహర్‌లాల్, ఎర్రబాలు, పాల్గొన్నారు.

తప్పిపోయిన పాపను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 1 : తప్పిపోయిన నాలుగేళ్ల పాపను పోలీసులు తిరిగి తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన పట్టణంలో గురువారం చోటు చేసుకున్నది. సీఐ టీ.కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు గ్రామానికి చెందిన కొమరం నరేశ్, వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె సుష్మను ఆధార్‌కార్డు అప్‌డేట్ నిమిత్తం సత్తుపల్లి పట్టణానికి తీసుకువచ్చారు. అక్కడి నుంచి తప్పిపోయిన పాపను చుట్టుపక్కల వెతకగా ఆచూకీ లభ్యం కాకపోవడంతో డయల్ 100కు కాల్ చేశాడు. పోలీసులు పాపను వెతుకుతుండగా సాయిపూజిత బైక్‌పాయింట్ వద్ద పాపను గుర్తించిన నిర్వాహకులు అక్కడే ఉండడంతో పోలీసులు ఆమెను గుర్తించి పాప వివరాలు తెలుసుకొని తల్లిదండ్రులు నరేశ్, వెంకటలక్ష్మికి అప్పగించారు.

పాపను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

ఎంపీడీవో శ్రీనివాసరావు మృతికి నివాళులు

ఎర్రుపాలెం, ఆగస్టు 1: గతంలో ఎర్రుపాలెం ఎంపీడీవోగా పనిచేసిన బెక్కంటి శ్రీనివాసరావు(60) బయ్యారం ఎంపీడీవో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యానికి గురై గురువారం ఉదయం మృతిచెందారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రీనివాసరావు మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, తహసీల్దార్ ఎం.ఉషాశారద, ఎంపీడీవో సురేందర్, ఏవో విజయభాస్కర్‌రెడ్డి, సామేలు, నరసింహారావు ఉన్నారు.

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత

మధిర, ఆగస్టు 1: మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన కనకపూడి నాగేశ్వరరావు కుమార్తె స్నేహ ఎన్ఐటీలో 198వ ర్యాంకు సాధించింది. వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ కోనా ధనికుమార్ చొరవతో పుల్లఖండం చంద్రశేఖర్‌రావు విద్యార్థినికి కొనిచ్చిన ల్యాప్‌టాప్‌ను మల్లు నందిని చేతుల మీదుగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

మధిర, ఆగస్టు 1: అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం డిప్యూటీ సీఎం భట్టి క్యాంపు కార్యాలయంలో భట్టి సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని చేతుల మీదుగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రజావాణి

ఎర్రుపాలెం, ఆగస్టు 1: ఈ నెల 5 నుంచి ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణీ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎం.ఉషాశారద గురువారం తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ

మధిర, ఆగస్టు 1: మాదక ద్రవ్యాలను అరికడదామని, సమాజాన్ని కాపాడుదామనే కార్యక్రమంతో యువతలో చైతన్యాన్ని నింపడానికి డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్‌ను మధిర సీఐ మధు ఆవిష్కరించారు.

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం స్థల పరిశీలన

బోనకల్లు, ఆగస్టు 1: మధిర రైల్వే ఐవోడబ్ల్యూ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బోనకల్లులో అండర్‌బ్రిడ్జి నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డీఏవో

ఎర్రుపాలెం, ఆగస్టు 1: మండలంలోని శఖునవీడు, రాజుపాలెం, మామునూరు, బనిగండ్లపాడు గ్రామాల్లో ఎరువుల దుకాణాలను, పీఏసీఎస్ సొసైటీలను ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల గురువారం తనిఖీలు నిర్వహించారు. ఏవో కే.విజయభాస్కర్‌రెడ్డి, ఏఈవోలు జిష్ణు, ధాత్రి, సుష్మ, బాలకృష్ణ, కృష్ణకుమారి, దుర్గాప్రసన్న పాల్గొన్నారు.

నేడు 24 బస్సుల్లో 1200 మంది టీచర్లు రాజధానికి..

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 1: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఉపాధ్యాయులతో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించనున్న సభకు ఖమ్మం జిల్లా నుంచి 24 బస్సుల్లో 1200 మంది టీచర్లు హాజరుయ్యేందుకు విద్యాశాఖాధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు ఖమ్మం రిక్కాబజార్ పాఠశాలలో ఎంఈవోలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించి రూట్‌మ్యాప్ గురించి వివరించారు. డీఈవో సోమశేఖరశర్మ, ఎంఈవోలు రాములు, శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వర్లు, సైదులు, విజయ్, వెంకన్న, రవీందర్, వీరాస్వామి పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా వెంకటసుబ్రమణ్యశాస్త్రి

బోనకల్లు, ఆగస్టు 1: మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి ఇన్‌చార్జి ఎంపీడీవోగా వీ.వెంకటసుబ్రమణ్యశాస్త్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపీడీవోగా విధులు నిర్వహించిన లకావత్ రాజు తన పదవీవిరమణ దృష్ట్యా వ్యక్తిగత శెలవులపై వెళ్లారు. ఈ మేరకు ఎంపీవో వీ.వెంకటసుబ్రమణ్యంశాస్త్రికి కలెక్టర్ అదనపు బాధ్యతలు అప్పగించారు.

పెనుబల్లి సొసైటీకి క్యూకట్టిన రైతులు

పెనుబల్లి, ఆగస్టు 1 : ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేవోనని రైతన్నలు గురువారం పెనుబల్లి సొసైటీ కార్యాలయానికి క్యూ కట్టారు. వెయ్యి మందికి పైగా అర్హులు ఉండగా కేవలం 300 మంది రైతుల పేర్లు జాబితా వచ్చింది. సొసైటీ పరిధిలోని రైతులందరికీ రుణమాఫీ వర్తించేలా చూస్తామని, రైతులు కొంత సమయ పాలన పాటించాలని సీఈవో అర్వపల్లి చెన్నారావు సూచించారు.

లారీ బోల్తా..

కొణిజర్ల, ఆగస్టు 1 : అతివేగంగా ప్రయాణిస్తూ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయి అదుపు తప్పి లారీ నడిరోడ్డుపై బోల్తాపడిన ఘటన మండల కేంద్రంలో గురువారం సాయంత్రం చోటు చేసుకున్నది. పోలీసులు, క్షతగాత్రుడు తెలిపిన ప్రకారం.. మహారాష్ట్రలోని సంగోరా ప్రాంతం నుంచి కోల్ కత్తాకు దానిమ్మకాయల లోడ్‌తో వెళ్తున్న లారీ కొణిజర్ల పోలీస్‌స్టేషన్ దాటగానే ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఈ క్రమంలో బస్సు వెనుక బాగానా లారీ తగిలింది. బస్సు స్వల్పంగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ రాజారాం చేతికి, క్లీనర్ ప్రమోద్ కాలికి స్వల్పగాయలయ్యాయి. వీరికి 108 సిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ముదిగొండ, ఆగస్టు1: మండలంలోని వల్లభి గ్రామానికి చెందిన కోయ పెద్ద ధనమూర్తి తన కూమరుడు అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం రెండు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లారు. ఈ క్రమంలో ఇంటి చుట్టుపక్కల వారు తలుపులు తీసి ఉండడం గమనించి వెంటనే పోలీసులు, ధనమూర్తికి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి చూడగా 30 తులాల బంగారం, రూ.4 లక్షల నగదు దుండగులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని, బాధితులు వచ్చాక పూర్తి వివరాలు తెలుస్తాయని ఎస్ఐ నరేష్ తెలిపారు.

ఆటోడ్రైవర్‌పై కత్తులతో సహచరుల దాడి

మామిళ్లగూడెం, ఆగస్టు 1: ఆటో యూనియన్ అడ్డాకు డబ్బులు చెల్లించేందుకు నిరాకరించిన ఓ ఆటో డ్రైవర్‌పై కొందరు వ్యక్తులు కత్తులతో విచక్షణరహితంగా దాడి చేశారు. ఖమ్మం కొత్త బస్టాండ్ వద్ద బుధవారం అర్ధరాత్రి ఆటోడ్రైవర్ల మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో ఓ ఆటోడ్రైవర్ పవన్‌సాయి తాను యూనియన్‌కు డబ్బులు చెల్లించబోనని చెప్పాడు. దీనిపై ఆగ్రహించిన స్థానిక ఆటో డ్రైవర్లు.. పవన్‌సాయిని వెంబడించి బస్‌డిపో వద్ద కత్తులతో తీవ్రంగా గాయపరిచారు. ప్రస్తుతం పవన్‌సాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దాడికి పాల్పడిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఐటీ హబ్‌ను సందర్శించిన కలెక్టర్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 1: ఖమ్మంలోని ఐటీ హాబ్‌ను కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐటీ హాబ్‌లో నిర్వహిస్తున్న ఐటీ కంపెనీల కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం టాస్క్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. నైపుణ్యం మెరుగుపరుచుకోవాలని సూచనలు చేశారు. కోర్సుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. రీజినల్ మేనేజర్ అశోక్‌కుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇకనుంచి మండలంలోనే ప్రజావాణి

ముదిగొండ, అగస్టు1: ఇక నుంచి మండలం కేంద్రంలోనే ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 5 నుంచి ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డీహెచ్ఎస్‌వో రమణ బదిలీ ఏడీ సహా పలువురు హెచ్‌వోలకు స్థానచలనం

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 1: జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి (డీహెచ్ఎస్‌వో) బీవీ రమణ నిర్మల్ జిల్లా అధికారిగా బదిలీ అయ్యారు. సహాయ సంచాలకురాలు అనిత మంచిర్యాల జిల్లా అధికారిగా బదిలీ కాగా.. జిల్లా కార్యాలయ పర్యవేక్షకురాలు విజయలక్ష్మి కొత్తగూడెం జిల్లా కార్యాలయ పర్యవేక్షకురాలిగా బదిలీ అయ్యారు. ఆయా నియోజకవర్గాల ఉద్యాన అధికారులు సైతం బదిలీ అయ్యారు. మధిర హెచ్‌వో నగేశ్ ఖమ్మానికి, ఖమ్మం హెచ్‌వో మీనాక్షి కొత్తగూడేనికి, కొత్తగూడెం టెక్నికల్ హెచ్‌వో అనిత ఖమ్మానికి, మహబూబాద్ హెచ్‌వో విష్ణు మధిరకు బదిలీ అయ్యారు. కాగా, నూతన జిల్లా అధికారి నియామకంలో మాత్రం స్పష్టం రాలేదు.

ఖమ్మం అర్బన్ ఎంఈవో బాధ్యతల స్వీకరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 1: ఖమ్మం అర్బన్-రఘునాథపాలెం మండల విద్యాశాఖాధికారిగా రాములు పాత డీఈవో కార్యాలయంలోని ఎంఈవో కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో ఇద్దరు రెగ్యులర్ ఎంఈవోలు ఉండగా అందులో రాములు ఒకరు. తొలుత స్కూల్ అసిస్టెంట్‌గా వృత్తిని ప్రారంభించిన ఆయన.. 1993 నుంచి 2005 వరకు పనిచేశారు. 2005లో ప్రమోషన్‌పై సత్తుపల్లిగా ఎంఈవోగా నియమితులయ్యారు. అప్పటి నుంచి 19 ఏళ్లపాటు ఒకే మండలంలో ఎంఈవోగా విధులు నిర్వర్తించారు. తాజా బదిలీల్లో అర్బన్-రఘునాథపాలేనికి వచ్చారు.

జూనియర్ కళాశాలల్లో బదిలీలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 1: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని బదిలీలు చేస్తూ ఇంటర్ విద్యాశాఖ సెక్రటరీ గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లాలో 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలుండగా వీటిల్లో 113 మంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది బదిలీ అయ్యారు. మల్టీజోన్-1 పరిధిలో ఇతర జిల్లాల నుంచి ఖమ్మం జిల్లాకు, ఖమ్మం జిల్లాలోని అధ్యాపకులు ఇతర జిల్లాలకు అలాట్ అయ్యారు. వీరిలో చాలామంది గురువారమే నూతన స్థానాల్లో బాధ్యతలు స్వీకరించారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

సత్తుపల్లి, ఆగస్టు 1 : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని కల్లూరు ఎస్సై షాకీర్, సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మీ అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం కల్లూరు బస్టాండ్‌లో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రకృతి ప్రకోపానికి గురికాకుండా ఉండాలంటే విధిగా మొక్కలు పెంచాలన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకొని మానవ మనుగడకే కష్టత రమవుతుందని, అందుకే ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఈవో నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజినీర్ మెకానికల్ సాహితి, విలేజ్ బస్‌ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ ఎస్.కే.మునీర్ పాషా, కంచి శ్యాంసన్, ఫీల్డ్‌అసిస్టెంట్ బాబుగౌడ్ ఉన్నారు.

పేదలు, కష్టాలు ఉన్నంత వరకు కమ్యూనిజం ఉంటుంది

బోనకల్లు, ఆగస్టు 1: కష్టాలు, పేదలు, పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత వరకు కమ్యూనిజం ఉంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో సీపీఎం నాయకురాలు పారా వెంకట్రావమ్మ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. కష్టాలు, కన్నీళ్లతో కమ్యూనిస్టు ఉద్యమాలు సాగుతాయన్నారు. నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వయోజన విద్య ఇన్‌చార్జి డీడీగా జయశంకర్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 1: వయోజన విద్య ఇన్‌చార్జి డిప్యూటీ డైరక్టర్‌గా ఎం.జయశంకర్ గురువారం జిల్లా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ వయోజన విద్య డీడీగా పనిచేస్తుండగా ఖమ్మం డీడీగా ఆయనను పూర్తి అదనపు బాధ్యలతో నియమించారు. గతంలో ఆయన ఖమ్మం జిల్లాలో 25 పాళ్లపాటు సూపర్‌వైజర్‌గా విధులు నిర్వర్తించారు. ఆ సమయంలో ఉత్తమ అధికారిగానూ మన్ననలు పొందారు. కాగా, బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, జడ్పీ సీఈవో వినోద్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే, బాధ్యతలు చేపట్టిన డీడీని ప్రాజెక్ట్ ఆఫీసర్ అనిల్, ఏపీవో అరుంధతి కలిసి వెల్‌కం చెప్పారు.

HDFC BANK
We understand your world

ప్రధాన కార్యాలయం: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబాయి-400 013.
ప్రాంతీయ కార్యాలయం: డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, ఇం.నెం. 6-3-246 మరియు 6-3-244/A, 3వ అంతస్తు, రోక్సానా పల్లాడియమ్, రోడ్ నెం. 1, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం నిమిత్తం ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన {రూల్ 9(1) రిఫర్ చేయండి}

రుణగ